# గుడ్ బై మై పూర్ హజ్బెండ్

వేమకోటి




త్రెల్లవారి అరగంట సేపైంది. పాల వాళ్ళతో, పెరుగువాళ్ళతో, కూర మ్మే వాళ్ళతో - వీధి కోలాహ ంగావుంది. శ్రీరామాంజనేయులు క్కమీదినుంచి లేచి వీధి అరుగు ుదకు వచ్చాడు.

తీరుబడిగా వళ్ళుతోముతూ కూర లమ్మే ముత్యాలమ్మతో, పాలమ్మే యశోదమ్మతో తగు మాత్రం హాస్యాలాడటం మొదలు పెట్టాడు.

"ఇదేం పొయ్యేకాలమో యీ పెద్ద మడిసికి! మనపై చావాళ్ళు

కాలేదు. బంగారంలాంటి యిల్లాలు యింట్లో వుండగా మన్తో పరాచికా లేంటి!" అని తిట్టుకొని పోయారు కొందరు. కొందరు నవ్వుకున్నారు.

"ఏమే! ఎక్కడ తగలడ్డావ్? కాఫిని పిట్ళుట్రా" అని వో కేక పెట్టాడు యింట్లోకి చూసి.

మత్తగజ గమనంతో పిళ్ళు తెచ్చింది - అతని అర్ధాంగి సుబ్బ లక్ష్మి చూడ చక్కని అమ్మాయి.

"ఏమే! వాడెళ్ళాడా లేదా?" ఉరిమినట్టే అడిగాడు. వీధిలో ఒక రిద్దరు ఆగి అటు చూసారు.

"ఎవరు?" చాలా మామూలుగా వుందా పిల్ల గొంతు.

"తెలీమా! నీ బావనంటూ నిన్న ననగా వచ్చి యింట్లో తిష్టవేసాడే- వాడే గోపాలంగాడు."

"తెల్లవారు ఝామున వెళ్ళి పోయాడు."

"ఆయినా పరాయి మగాళ్ళ కంటపడటానికి నీకెట్లా సిగ్గులేదే! పైగా బావట- బావ! తెలీక కట్టు కున్నా నిన్ను! మా వంశం ఎలాంటి దనలు? నిప్పు-నిప్పులాంటిదికదే!"

ఆలా అత్యంత మృదువైన భాషలో అతని వాగ్ధాటి సాగినంత కాలం ఆమె అలాగే నిలబడివుంది, స్థిరంగా.

ఇహ అతనికి విసుగేసింది. "పో— అవతలకి. కాస్త కాఫీ తగలబొయ్యి మొహాన. మొగాడన్న గౌరవం లేదసలు. అర్ధరాత్రి దాకా ఇంటి కోసం యింత చాకిరీచేసి అఘోరించాడే— పెంద్రాళే కాస్త కాఫీ పోద్దామనై నాలేదు. అదేమిటా మాదు వానన! ఇంత పో- వంటిం ట్లోకి దరిద్రపు మొహం దానా!" అని అరిచాడు.

"అయితే వెళ్ళమంటారా? సరే" అంటూ వినయంగా వెళ్ళింది ఆరు గజాల నేత చీర వంటినిండా కప్పుకున్న సుబ్బలక్ష్మి.

"ఏం చేస్తున్నారండీ ఆంజనే యులుగారూ?" అంటూ వచ్చాడు తోటి ఉద్యోగి సదానందం.

"రండి - రండి" అంటూనే, "ఏమోయ్ లక్ష్మి! పని మనిషిచేత రెండు కప్పుల కాఫీ పంపించు" అని కేకేసాడు మొహం నిండా నవ్వు పులుముకుని ఆంజనేయులు.

"పనిమనిషి లేదండీ!" అంటూ భార్యే తెచ్చింది.

"ఇలా తగలెట్టావేం కాఫీ— నల్లగా! కాఫిని పాలు బొయ్యి" అన్నాడు ఆంజనేయులు కోపంగా.

"పరాయి మగాళ్ళ కంట యెలా పడ్డావే —అని యిందాక మీరు తిడు తున్నప్పుడు పొంగిపోగా మిగిలినవి ఈ కాఫిని పాలేనండీ!" వినయంగా విన్నవించిందామె.

"ఇంక యింట్లో లేవా! డామిట్!" అని అరిచాక - అతనికి

ఎదురుగా మరో మనిషి వున్నట్టు గుర్తుకొచ్చింది.

"ఆఫీసులో మాట్లాడుకుందాం లెండి" అంటూ గభాల్న లేచి వెళ్ళిపోయాడు సదానందం పరిస్థితి అర్థం చేసుకుని.

రాత్రి భోజనాలయ్యాక అంజనేయులు ఇవతలకి వచ్చేసాడు. సుబ్బలక్ష్మి వంటిల్లు సర్దుతున్నది.

"ఇంకెంతసేపు అఘోరిస్తావే అక్కడ? రా" అని కేకేసాడు అతగాడు.

మరుక్షణం ఆమె ప్రత్యక్షం.

విస్తుపోయాడతను భార్యని చూడగానే.

ఇల్లు కడుగుతోంది గాబోలు! చేతిలో చీపురు పీళ్ళు కారుతోంది చుక్క-చుక్కలుగా. మాసిపోయిన చీర, చెమటకి తడిసిన జాకెట్టూ, జిడ్డోడుతున్న మొహం, చెరిగిన జుట్టు......మొహమంతా పాకిన బొట్టూ - ముక్కును వద్దు పెట్టుకోవాలనుకుంటోంది.

"వచ్చావూ-దిబ్బ మొహందానా! ఒక్క ఎక్స్‌ప్రెషన్ కనిపించదు గదా! నా ఖర్మలే! పిన్నా తిట్టినా ఒకటే. పొగిడినా ఒకటే-రాక్షసివి. పోనీ వంటింటి తలుపైనా వేసావా వాళ్ళ?" అరుస్తూనే రెండు చేతులతో తల పట్టుకున్నాడు.

అడ్డంగా తలూపింది.

"అయ్యో! రామా! వెళ్ళి వేసిరా!"

భర్త ఆజ్ఞ నిర్వర్తించింది. కానీ సుబ్బలక్ష్మి చేతిలో చీపురుకట్ట అలాగే వుంది.

"సరే-బావుంది భాగోతం! వెళ్ళి ఇల్లు పూర్తిగా కడిగేసిరా" అంటూ ఆమెతో పాటే వంటింట్లోకొచ్చాడు.

ఏ భావమూ మెదలని మొహంతో ఇల్లు కడుగుతోందామె.

"అయ్యో! ఇదేమిటి-పాలమీద మూతలే? తోడేసావా అసలు?" అని అడిగాడతను.

"లేదు."

నిర్ఘాంతపోయి నిలబడిపోయాడు ఒక నిమిషం.

"సరే-రేపట్నించీ వసంతా అయ్యాకే రా" అంటూ గదిలోకి వెళ్ళిపోయాడు చిరాగ్గా. సిగరెట్ మీద సిగరెట్ తగలేస్తూ కూచున్నాడు వెళ్ళి.

తర్వాత కాస్సేపటికి ఆమె వచ్చింది. అదే జిడ్డు మొఖం. కానీ చీపురుకట్ట మాత్రం లేదు.

ఒక్క నిమిషం స్త్రీ దగ్గిర పురుషుడై పోయాడతను.

"చూడు! కట్టుకున్న వాడి దగ్గరకు వస్తున్నావు గదా- ఈ అవ

శారం యేమిటి? కొత్త కుర్రంగా తయారవకూడదూ!" అన్నాడు. కాస్తంత లాలన అతని గొంతులో.

"పెళ్ళాలు సావిపావల్లా అవశ్యంగా తయారుకాకూడదన్నారు గదా? ఆ మధ్య నెమలికంఠం రంగు సిల్కుచీర కట్టుకుని, పువ్వులు పెట్టుకుని వస్తే తిట్టారు గదా?" స్థిమితంగా చెప్పింది.

ఆమె గొంతులో గాని, ముఖ భంగిమలోగాని యే విధమైన ఎగతాళీ, కోపమూ, సాధింపూ కనబడలేదు

నోరు మెదపటానికి వీలుచిక్కలేదు పాపం-ఆంజనేయులుకి.

♦ ♦ ♦

పొద్దున మొహం కడుగుతూ అలవాటు ప్రకారం రామితో సరస మాడుతున్న భర్తను చూసింది సుబ్బలక్ష్మి.

"ఏమేఁ ఎక్కడ చచ్చావ్? చేటా, డబ్బులూ తేరా" అని అరిస్తే గుక్కిళ్ళపడి సరుకు వస్తువులతో వెంటనే వచ్చేసింది.

"ఏం పిక్కలే నీవి! మొక్కజొన్న పొత్తుల! నారెవాఁ ఏం చెక్కిళ్ళే నీవి - మామిడి పళ్ళు" అంటూ సుతారంగా స్పృశించబోతూ తమాషాలు చేస్తున్నాడు అతను.

రామి సిగ్గుపడుతూ "పొండయ్యగారూఁ" అంటోంది.

"ఏం చీరే యిది-ఒళ్ళు దాచటల్లేదు సరిగ్గా. వాడెట్టాంటి మొగుడే నీకుఁ బందరు లడ్డులాంటి పిన్నాగ్గేసాడేమే" అంటూన్నాడు. రామిలో చిరాకు కన్పించింది. అది గమనించాడు.

"తొందరగా తుయ్యవే. అర కిలో బెండకాయలు, అర కిలో వంకాయలు, ఇంకెంత సేపు?" అంటూ దూరంగా జరిగాడు.

వెనకాల భార్య చీర తగిలింది. ఆమెను చూసి గతుక్కుమన్నాడు. కానీ ఆమె మొహం మటుకు అలసటగా వున్నా ప్రశాంతంగా వుంది

"ఛ-ఈ జాతే యింత. మగాళ్ళు కన్పిస్తే చాలు-పైన పడటమే! అందుకే మొగుడొదిలేసాడు. దాన్ని." సన్నగా అనుకున్నాడు స్వగతంగా భార్యకు వినబడాలని.

"సాయంత్రం బజారు కెళదాం రెడీగా వుండు- పెళ్ళయ్యాక వెళ్ళలేదు మనం" అన్నాడు కూరగాయలు తీసుకుని లోపల కెళుతున్న భార్యనుద్దేశించి.

♦ ♦ ♦

సాయంకాలం బజార్లో—

"హాయ్ అంజన్! యిక్కడున్నావా? మొన్న ఆదివారం వస్తానని ప్రామిస్ చేసావు - రాలేదు. లిల్లితో, రోజీతో, రమణితో కూడా ఈ మధ్య అబద్ధాలు చెప్తున్నావుట! ఏం—పెళ్ళయ్యాక అంతగా మారిపోయావా? మారనని ప్రమాణం చేసావు-మన అనుబంధాలు అంత తేలిగ్గా మర్చిపోనన్నావు. ఓ కొత్త పిట్టను పట్టినట్టున్నావే. ఏం బావుంది? పాత చింతకాయ పచ్చడిలా వుంది. అన్నట్టు గుర్తొచ్చింది-వెర్రైటీ కోసమా?" అని గడగడ వాగుతూ అతని భుజం మీద చెయ్యేసింది వన్నెలు కురిపే వాక వగలాడి, పిటీ ఎంపోరియంలో.

"పారిజాతం! ఆమె యెవరను కుంటున్నావు? నా భార్య" అంటూ గబగబా అక్కడ్నించి కదిలాడు శ్రీరామాంజనేయులు. అతని వెనకే విస్మిత దృక్కులతో సుబ్బలక్ష్మి అనుసరించింది.

అతనికి లోలోపల కాస్తంత జంకుగానూ, 'ఆ—ఏం చేస్తుందిలే నన్ను! ఆడముద్దు-మొగాణ్నీ.... అందునా కట్టుకున్నవాడ్నీ యెదిరించి ఈ లోకంలో బతకలేదని తెలీదా ఏం?' అన్న అహంకారంగానూ వుంది.

కానీ ఒక తేడా మటుకు ప్రత్యక్షంగా తెలుస్తోందతనికి.

ఇదివరకు యే ఆడదానితో బయటికెళ్ళినా కలగని తృప్తి, గర్వం భార్యతో వెళ్తే కలిగినై. తన వస్తువు కదా మరి! అందుకే యేదో ఎదమెత్తని లోపలి పొరలో భార్యంటే ఆపేక్ష. కానీ అహంకారం దాన్ని కప్పేసింది.

ఇంతలో అందంగా వున్న యువకుడు సుబ్బలక్ష్మిని చూసి పరుగెత్తుకొచ్చాడు.

"హల్లో సుబ్బూ! యేమిటీ హఠాద్దర్శనం? మీ వారిదీవూరే నన్నమాట! చూసావా-నాకు చెప్పనే లేదే! అప్పుడే మర్చిపోయావా ఆ రోజులు? మనం కలిసి చదువుకున్న తియ్యని రోజులు?" అంటూ ఎమోషనల్ గా పలకరించేసాడు శ్యామ్.

భర్తకు పరిచయం చేసింది సుబ్బలక్ష్మి శ్యామను-చిన్ననాటి స్నేహితుడుగా.

ఆ రాత్రి—

"చెప్పు- యెన్నో మొగుడే వాడు? అంత తియ్యగా వుండేవేం ఆ రోజులు? ఓహోహో! చూపిస్తానే, ఆ తీపంతా రుచి చూపిస్తా యిప్పుడు" అని అరిచాడు-అరిచాడు నోరు నెప్పెట్టేదాకా అరచి, చెయ్యి నొప్పెట్టేదాకా కొట్టి అలసి

పోయాడు. అంజనేయులు. ఆమె వొంటి మీద వాతలు తేలినా ఆమె పెదవి మెదపలేదు- రాతి బొమ్మ లాగే వుండిపోయింది.

* * *

మర్నాడు—

అతని గుండె గుబులుగా వుంది. మనసు చెరువై పోతోంది. 'తన భార్య శీలం పోయినట్టా? తెలీట ల్లేదు. శీలం అనేది ఆడమనిషికి ఎంత అవసరం!' అనుకున్నాడు.

కాస్త సాంత్వనం కోసం రాజేశ్వరి యింటికి వెళ్ళొచ్చాడు. చిత్తుగా, మత్తుగా తాగి తూలుతూ వచ్చాడు.

ఆమె నిద్ర పోతోంది.

"లేవే-లే! దున్నపోతులా పడు కున్నావా? మొగుడు యింకా యింటికి రాలేదే అని యెదురు చూడక్కర్లా? అయ్యో! భర్త యింకా రాలేదేమా- అని పెళ్ళాలు దుఃఖపడతారని విన్నాను. అలా అందరిలాగా నువ్వు నా కోసం యెదురుచూస్తూ కూచుంటావేమో నని ఆశపడ్డాను. ఛీ-ఒక్కరోజు_ ఒక్కటంటే వొక్కరోజు నా కోసం ఆరాటపడ్డావా? కట్టుకున్న వాడి సంగతి అసలు పట్టించుకునే తీరికెక్కడిదిలే నీకు? ఎంతసేపూ సూర్యారావూ, గోపి, సుందరమూ, శ్యామూ.... యింక ఎంతమంది గురించి కలలు కంటున్నావే?" అని యధాప్రకారం వంగి వంగిగా గోల చేసి మంచాని కడ్డంగా పడి నిద్ర పోయినాడు అంజనేయులు భార్యను లేపి.

ఒద్దికగా కూచుని అతని షోఖంతా విన్నది సుబ్బలక్ష్మి. నిద్రపోతున్న అతని మొహం విదారించి చూసింది.

'సారీ సర్! ఐకాంట్ డు ఎనీ హెల్ప్ ఫర్ యు' అనుకుంది. వెడల్పయిన ఆమె కళ్ళవెంట నీళ్ళు ఉబికి వచ్చినై. ఆరునెలల సాహ చర్యం మరి! జాలిగా అతని ముంగు రులు సవరించింది. మెల్లిగా అతని నుదుటిని అధరాలతో స్పృశించవ బోయి- మానేసింది.

♦ ♦ ♦

ఎప్పట్లా కాకుండా చాలా ఆల స్యంగా మెలకువ వచ్చింది అంజ నేయులికి.

"ఏమే! ఎక్కడ చచ్చావు? ఆఫీసుకి టైమైపోయిందిగదే. ఇంత సేపూ నన్ను లేపకుండా ఏం చేస్తు న్నావే పాడుమొహమా!" కోపంగా రంకెలేసాడు మంచంమీద కూచుని.

కానీ ఆమె ఎప్పటికి మల్లే ఏడు గజాల నేతముతక చీర కట్టుకుని, భుజం చుట్టూ కొంగు తిప్పుకుని బొడ్డులో దోపుకుని హాజరు కాలేదు.

వచ్చి కదలకుండా నిలబడి భర్తగారి తిట్ల దండకాన్ని భక్తిశ్రద్ధలతో ఆలకించి ధన్యురాలవలేదు.

ఆంజనేయులుకి కొద్దిగా ఆశ్చర్యం వేసింది. వెంటనే లీలగా భయమేసింది.

వంటింట్లోకి పరిగెత్తాడు. ఖాళీ! ముందు గదిలో కెళ్ళాడు. అది ఖాళీనే! ఇంట్లో యెక్కడా లేదు.

"ఏమైపోయిందిది!"

పనిమనిషి వచ్చినట్టు లేదు. అంట్లగిన్నెలు వోమూల, ఇల్లంతా గజిబిజిగా - ఏమిటో బావురుమన్నట్టు. అతనికేం చెయ్యాలో తోచలేదు. ఒక్క నిమిషం అలా నిలబడిపోయాడు.

"మగడు మెచ్చిన చాన కాపురం లోనా, మొగలిపూలగాలి- ముత్యాల వానా. ఇంటి ఇల్లాలికీ ఎంత సౌభాగ్యం ఇంటిల్లిపాదికీ అంత వైభోగం!" దూరంగా ఎక్కడో రేడియోలో వినిపిస్తుంది.

ఎవిటో తెలీని ఆదుర్దా పట్టుకుంది ఆంజనేయులికి. వెళ్ళి మొఖం కడుక్కున్నాడు గబగబా. ఏమనుకొని రాము కూరల బుట్టతో-తనచేత దాని అందాన్ని పొగిడించుకోడానికి పిలుస్తోంది. వీధి అరుగుమీద తీరిగ్గా కూచుని ముఖం కడుగుతూ, సరసాలాడుతూ కూచోటాని కిప్పుడు టైమేది? మనస్సిమిత మేదసలు? తల పగిలిపోతోంది.

ముందు కాస్త కాఫీ పడాలి. హోటలుకు బయల్దేరబోయి ఆగాడు. చాలా దూరం అది.

ఇక తప్పేదేముంది? స్టౌ వెలిగిద్దామని చూస్తే దాని క్రింద వొక వుత్తరం.

ఇంకా ఆలగానే వుందతనికి.... భార్య పొద్దున్నే ఎక్కడో కలుసుకోవటానికి వెళ్ళి వుంటుందని, రాగానే చీకాకు బాదటానికి వువ్విళ్ళూరుతున్న అతనికి అశనిపాతంలా ఆ కాయితం.

తీసుకుని విప్పాడు. చేతులు వణికినట్లుంటే, 'ఛా - మొగాణ్ని. నాకేం భయం?' అని గాంభీర్యం పులుముకున్నాడు.

ఆ ముత్యాల్లాంటి అక్షరాలు చూస్తూంటే కళ్ళముందు కుందనపు బొమ్మలాంటి సుబ్బలక్ష్మి కనబడటం మొదలు పెట్టింది.

"శ్రీ ఆంజనేయులుగారికి,

ఆరునెలలు కలిసివున్న నేనాకి అక్షరాలా అనుకోవే ఆనందల రూపాయలు కట్నమిచ్చి అందరి ముందరా అగ్నిసాక్షిగా మీ చేత తాళి కట్టించుకున్న పాపానికి ఈ వుత్తరం రాయవలసి వచ్చింది.

పెళ్ళయిన మొదటి నెలలో నే

అరటిపండు వొలిచినట్లుఅర్ధమైంది- మీ సౌశీల్యం. దానికి మెరుగులు పెడుతూన్న మీ సంస్కారం, సౌజన్యం చూసి ముగ్ధురాలినై పోయినాను. కుక్కకంటే, గాడిద కంటే, పందికంటే కూడా నన్ను హేయంగా తిట్టినా, చూసినా సహించాను.

శ్యామ్ నాకు అన్న. మా పెద తాతగారి మనవడు. ఫర్ యువర్ ఇన్ఫర్మేషన్-రాయవలసి వచ్చింది సంగతి. కాలేజీలో చదివేదిసాను గనక ఇంకే క్లాస్‌మేటయినా పలకరించవచ్చు. అంతమాత్రాన—

మిమ్మల్ని పారిజాతం పలకరించి ప్లేనవకుంటారా? మీకన్న దగ్గఱాలే అందరికీ వంటయ్యేనకుంటున్నారా?

కానీ నిన్న నేం జరిగిందో తెలుసా? నా వంట్లో బాగులేక డాక్టరు దగ్గరకు వెళ్ళాను. నేను పిల్లల్ని కనడానికి వీల్లేదని చెప్పిందావిడ. నాకున్న వొకే వొక ఆశ, ఆధారం, ఆనందం పిల్లలు, మాతృత్వానికి కూడా నేను నోచుకోనంటే—నా క్షోభ ఏమని చెప్పను? డాక్టరు దగ్గర యేడ్చాను. ఎలాగైనా నాకు పుత్రభిక్ష పెట్టమని వేడుకున్నాను. ఆవిడ కూడా చాలా బాధపడ్డారు. తీవ్ర సుఖ వ్యాధులవల్ల పాడైపోయిన వాళ్ళకు పిల్లల్నికనే అర్హత లేదన్నారు. 'అంగవికలురుగా, దుర్బలంగా, కురూపులుగా, జబ్బులతో పుట్టే శాపగ్రస్తులైన పిల్లలు నీకు మాత్రం ఎందుకమ్మా?' అన్నారు.

నాకు ఇప్పట్నించే మందిచ్చి నయం చెయ్యమని చేతులు జోడించి వేడుకున్నా నావిడ్ని. కానీ 'నీ కొక్కదానికీ ట్రీట్‌మెంటు యిస్తే లాభంలేదు. ముందు నీ భర్తకి దీర్ఘకాల చికిత్స జరగాలి. తర్వాత అతను జాగ్రత్తగా వుండాలి మళ్ళీ వ్యాధి రాకుండా. దీని కంతటికీ చాలా టైము పడుతుంది' అన్నారు.

ఇప్పుడు మీ పీడంటేనే నాకసహ్యం. మహానుభావులైన కందుకూరి, గురజాడాదుల పుణ్యమా అని చదువుకున్నాను. ఒక ఏజన్సీ ప్రాంతంలో వున్న స్కూల్లో ఉపాధ్యాయినిగా వెళుతున్నాను.

నేను వెళ్ళిపోయాక కదా అని మళ్ళీ పెళ్ళి చేసుకునేరు. యింకో స్త్రీ మూర్తి జీవితం సర్వనాశనం కావడానికి అవకాశం మీ యివ్వను. విడాకులు నా నుంచి ఆశించండి. గుడ్‌బై మై పూర్ హజ్బెండ్!

సుబ్బలక్ష్మి."

గడ్డు విటకరించుకొని చూస్తూ వుండిపోయాడు-పూర్ హజ్బెండ్ ఆంజనేయులు!